జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 4 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5



## భారత మహిళ క్రికెట్ జట్టుకు తొలి వన్డే ప్రపంచ కప్ విజయం

- మాజీ ఎంపీ నామ అభినందనలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** భారత మహిళ క్రికెట్ జట్టు వన్డే ప్రపంచ కప్ తొలి సారిగా గెలిచి భారత క్రీడా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత మహిళ క్రికెట్ జట్టుకు నామ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మహిళలు క్రీడా రంగంలో చూపుతున్న ప్రతిభ దేశానికి గర్వకారణమని, ఈ విజయం భారత మహిళా శక్తి స్ఫూర్తిని ప్రపంచానికి తెలియజేసిందని ఆయన తెలిపారు. ప్రపంచ కప్ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్ ల్లో ఓడిన మహిళా జట్టు ధైర్యంగా చివరి దాకా పోరాడారని కొనియాడారు. సెమీస్ లో ఆస్ట్రేలియా పైన రికార్డు రన్స్ ఛేదన చేసి ఓడించటంతో పాటు, ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా పై జట్టులోని ప్రతీ ఒక్కరు సమిష్టిగా రాణించి ఘన విజయం సాధించినందుకు దేశ ప్రజలంతా గర్వపడుతున్నారన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే అంతర్జాతీయ వేదికపై భారత్ జెండాను ఎగురవేయాలని ఆకాంక్షిస్తూ, కోచ్, మేనేజ్ మెంట్, సపోర్ట్ స్టాఫ్ అందరికీ కూడా ఆయన అభినందనలు తెలిపారు.

# జనం మెచ్చిన నాయకుడు...
## తండ్రికి తగ్గ తనయుడు...
# తుమ్మల యుగంధర్



3 లో..

- అనతి కాలంలోనే ప్రజల గుండెల్లో నిలిచిపోయిన యువనేత తుమ్మల యుగంధర్
- సమస్యల, పరిష్కార సాధనలో చతురత
- సమయ స్ఫూర్తిలో నైపుణ్యం.
- మాట ఇస్తే మడమ తిప్పని యువ నాయకుడు
- సేవే లక్ష్యం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నడిచే యువనేత

"రాజకీయ చైతన్యం గల ఖమ్మం జిల్లా గుమ్మంలో నాయకుల నాయకత్వ లక్షణాలను సుదీర్ఘంగా కొనసాగించగల సత్తా, జనం గుండెల్లో తరత రాలుగా నిలిచిపోగలిగే చరిష్మాతో పాటు ఖమ్మం రాజకీయ చరిత్రలో తరతరాలుగా నిలిచిపోయే ఏకైక పేరు తుమ్మల నాగేశ్వరరావు. రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన తుమ్మల నాగేశ్వరరావు తనయుడు గానే కాకుండా తండ్రి వారసత్వ రాజకీయ లక్షణాలను, ప్రజలకు అండదండగా ఉండే తత్వాన్ని సమస్య అంటే సాధించేదాకా పట్టువదలని విక్రమార్కుడు. సామాజిక అభివృద్ధితో పాటు, మౌలిక వసతులు కల్పించడం, ప్రజలకు అందుబాటులో ఉండటం, పనులను సకాలంలో దగ్గర ఉండి చేయడంలో నిత్య కృషీవలుడు. అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యను తన సమస్యగా భావించి జరగాల్సిన న్యాయాన్ని సత్వరం చేయించగలిగిన నైపుణ్యం ఉన్న యువ నాయకుడు తుమ్మల యుగంధర్."

● ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి

## చేప పిల్లలు చెరువుకు చేరాలి

### రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖల మంత్రివర్యులు వాకిటి శ్రీహరి

- నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి
- చేప పిల్లల చెరువులలో విడుదల కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి
- మత్స్యశాఖపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక చేప పిల్లలు చెరువుకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖల మంత్రివర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు తెలిపారు. రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వర్యులు, సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై

మిగతా 2 లో...

## నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

- కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలి
- ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూ లీగల్ సర్వీస్ అథారిటీ తరపున

మిగతా 2 లో...

## నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ



(మొదటి పేజీ తరువాయి...)

ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు.యాక్సిడెంట్,భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు.లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ,న్యాయమూర్తులు,జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వెంకటేశ్వర రావు,నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు, సంధ్యారాణి, పోలీస్, ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, చిట్ ఫండ్,ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాత్ మరణంతో అక్కడ ఉప ఎన్నికలు అనివార్యమైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డికి పార్టీ అధిష్టానం టికెట్ ఇవ్వడం జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపరాజు రామచంద్ర రావు జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధిలోని కొంత ప్రాంతానికి గత పార్లమెంటు ఎన్నికలలో ఖమ్మం నుండి పోటీ చేసిన తాండ్ర వినోద్ రావుకి ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వడం జరిగినది.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు సారధ్యంలో లంకల దీపక్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రతి బూతులో, ప్రతి గడపకు విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నామని , గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు జూబ్లీహిల్స్ లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని, అలాగే కేంద్ర ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని,నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచిన వాటిని ప్రజలకు వినియోగించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విఫలమయ్యాడని వివరిస్తూ ప్రచారాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నామన్నారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ముందుండి నడిపిస్తున్నారని,కేంద్రం నుండి అనేక వందల కోట్ల రూపాయలు విడుదల చేయిస్తున్న ఇక్కడి రేవంత్ సర్కార్ వాటిని వినియోగించడం లో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు.11వ తారీఖున జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు.అలాగే ప్రచారంలో ఏ డివిజన్ కి వెళ్ళినా, ఏ ప్రాంతానికి వెళ్ళినా ప్రజలు భారతీయ జనతా పార్టీ ని విశేషంగా ఆదరిస్తున్నారని ఇది చాలా సంతోషకరమైన విషయమని, అలాగే ప్రజల ఆదరాభిమానాలు చూస్తుంటే రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా నిలుస్తుంది అని తాండ్ర వినోద్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చేప పిల్లలు చెరువుకు చేరాలి

(మొదటి పేజీ తరువాయి...)

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొన్నారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ, తదితర అంశాలపై సమీక్షించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖల మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చేపలు చెరువులలో విడుదల కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప,రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని అన్నారు.చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టిసారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూరి చేయాలని అన్నారు. ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.టీ–మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు,సరఫరాదారుల, రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు.చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు,మండల వ్యవసాయ అధికారులు,ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు.జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటి పారుదల




అధికారి,పంచాయతీ అధికారి,చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి,కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు.పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని మంత్రి సూచించారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని అన్నారు.మత్స్యకారులు అధికంగా చేపల ఉత్పత్తి చేసేలా చూడాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ వీసీ అనంతరం అధికారులతో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శి, మండలంలో ఉన్న నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో చర్చించుకుని చేప పిల్లల విడుదల షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రాం,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనముల కొరకు ఈ-పాస్ వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి

- **జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక 2024–25 సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూల్స్ లో చదువుతున్న 9, 10వ తరగతి బీసీ విద్యార్థులకు ఉపకార వేతనముల మంజూరు కొరకు ఈ – పాస్ వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు సౌకర్యం కల్పించబడినదని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9, 10వ తరగతి విద్యార్థులు https://telanganaepass.cgg. gov. in వెబ్ సైట్ అడ్రస్ ద్వారా దరఖాస్తు చేరుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి తెలిపారు.దరఖాస్తుతో పాటు ఆదాయ సర్టిఫికెట్ , ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్థి బ్యాంక్ పాస్ బుక్ తల్లి / తండ్రి జాయింట్ అకౌంట్ తో తెరచి జిరాక్స్ కాపీలను జతపరచాలని అన్నారు.ఆన్ లైన్ లో పూర్తి చేసిన దరఖాస్తుల వివరాలను ప్రింట్ తీసి, అట్టి దరఖాస్తులకు పైన తెలిపిన సర్టిఫికెట్స్ కాపీలను జతపరచి, కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి కార్యాలయం, రెండవ అంతస్తు, రూమ్ నెంబర్ ఎస్–30,వి.వెంకటాయపాలెం లో సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గుడ్‌న్యూస్ విద్యార్థులు



**ఏన్కూరు, నవంబర్ 3 (ప్రజా జ్యోతి )** ఏన్కూరు మండలం తూతక లింగన్నపేట గుడ్‌న్యూస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించిన ఎంపికల్లో 13 మంది ఎంపికయ్యారని, నిజామాబాద్‌లో ఈ నెలలో జరిగే పోటీలకు హాజరు కానున్నట్లు హెచ్ఎం సిస్టర్ అమల తెలిపారు. అండర్–14లో ఎల్. పరిణిత, జి.కీర్తన, జి. భానుదీక్షిత, ఎం.గౌరవ్‌సుహాస్, టి.భాస్కర్, ఎం.పవన్‌బాబు, అండర్–17లో జి.రితిక, వి.లక్ష్మీప్రణవి, ఎన్.సౌక్షిత, ఇ.అవనిత, ఆర్.రాంచరణ్, ఎం.ఆర్యన్ బాబు, పి.కిరణ్‌కుమార్, వి.ఈశ్వరాచారి, జి.పార్థు, ఎ.వాసు, ఎం.మనస్విక్‌లు ఎంపికయ్యారు. విద్యార్థులతోపాటు పీఈటీ లక్ష్మణ్ ను కరస్పాండెంట్ సిస్టర్ జోల్సిన్, హెచ్ఎం సిస్టర్ అమల అభినందించారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల వి.డి.వోస్ కాలనీ విద్యార్థిని ప్రతిభ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక నేషనల్ లేవల్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్ 2025 పోటీలలో నర్మద సోటోకన్ స్పోర్ట్స్ కరాటే సెల్ఫ్ డిఫేన్స్ అకాడమీ,కాజీపేట్,హన్మకొండ వారు పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న అండర్– 10 స్పారింగ్ విభాగంలో ఖమ్మం నగరంలోని స్థానిక వి.డి.వోస్ కాలనీలో గల రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్లో 5వ తరగతి చదువుతున్న వై. సాయి ఫర్ణిక ఆరెంజ్ బెల్టులో కాంస్య పతకం సాధించింది. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి నాగేంద్రకుమార్ 5వ తరగతి చదువుతున్న వై. సాయి ఫర్ణికను జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభసాధించి, తన సత్తా చాటారని అభినందించారు.వివిధ విభాగాలలో జరిగిన పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని డైరెక్టర్ నీలిమా, కె. శ్రీధర్రావు, ప్రిన్సిపల్ టి. గోపాలక్రిష్ణ విద్యార్థిని అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేద్రం ఏర్పాటు

**వేంసూరు నవంబర్ 3 (ప్రజాజ్యోతి ):** వేంసూరు మండలంలో భరణిపాడు మరియు దుద్దెపూడి గ్రామాలలో పి ఏ సి యస్ చైర్మన్ కూరపాటి శ్రీనివాస రావు (నాని ) అధ్యర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్బంగా నాని మాట్లాడుతూ భరణి పాడు గ్రామ రైతులకు గ్రామ పంచాయతీ ఆఫీస్ రోడ్డులో మేడా వెంకయ్య.(కూరపాటి కృష్ణా బాబు ) ఖాళీ స్థలంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆదేశాలతో భరిణిపాడు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది సన్న రకం ధాన్యం క్వింటాకు 2,389. దొడ్డు రకం ధాన్యం క్వింటాకు 2369. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వటం జరుగుతుంది కావున గ్రామ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవలసిందిగా భరణి పాడు పిఎసిఎస్ చైర్మన్ కూరపాటి శ్రీనివాసరావు(నాని )కోరారు.





## జనం మెచ్చిన నాయకుడు...
## తండ్రికి తగ్గ తనయుడు...
# తుమ్మల యుగంధర్

- అనతి కాలంలోనే ప్రజల గుండెల్లో నిలిచిపోయిన యువనేత తుమ్మల యుగంధర్
- సమస్యల, పరిష్కార సాధనలో చతురత
- సమయ స్ఫూర్తిలో నైపుణ్యం.
- మాట ఇస్తే మడమ తిప్పని యువ నాయకుడు
- సేవే లక్ష్యం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నడిచే యువనేత

"రాజకీయ చైతన్యం గల ఖమ్మం జిల్లా గుమ్మంలో నాయకుల నాయకత్వ లక్షణాలను సుదీర్ఘంగా కొనసాగించగల సత్తా, జనం గుండెల్లో తరత రాలుగా నిలిచిపోగలిగే చరిష్మాతో పాటు ఖమ్మం రాజకీయ చరిత్రలో తరతరాలుగా నిలిచిపోయే ఏకైక పేరు తుమ్మల నాగేశ్వరరావు. రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన తుమ్మల నాగేశ్వరరావు తనయుడు గానే కాకుండా తండ్రి వారసత్వ రాజకీయ లక్షణాలను, ప్రజలకు అండదండగా ఉండే తత్వాన్ని సమస్య అంటే సాధించేదాకా పట్టువదలని విక్రమార్కుడు. సామాజిక అభివృద్ధితో పాటు, మౌలిక వసతులు కల్పించడం, ప్రజలకు అందుబాటులో ఉండటం, పనులను సకాలంలో దగ్గర ఉండి చేయడంలో నిత్య కృషీవలుడు. అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యను తన సమస్యగా భావించి జరగాల్సిన న్యాయాన్ని సత్వరం చేయించగలిగిన నైపుణ్యం ఉన్న యువ నాయకుడు తుమ్మల యుగంధర్."

● ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి

### సేవే లక్ష్యం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నడిచే యువనేత







నగరంలో నాయకత్వ పటిమతో జనం గుండెల్లో ఉన్న యుగంధర్,సమస్య అంటే సాధనకు, పరిష్కారానికి మొట్టమొదటిగా ప్రజలకు గుర్తొచ్చే పేరుగా ప్రసిద్ధి గాంచాడు. క్యాంపు కార్యాలయంలో నిత్యం అందుబాటులో ఉండటం, పార్టీ కార్యకలాపాలు, తండ్రి మంత్రిగా అనేక పనుల్లో బిజీగా ఉన్నా నియోజకవర్గంలో ఉన్న ప్రతి పనిని చేస్తూనే సామాజిక మాధ్యమాలలో ఫలాన కష్టం అన్నా అని ట్యాగ్ చేసినా పొద్దు పొడిచే లోపు అక్కడ వాలి పోవడం నిత్య కృత్యంగా అలవర్చుకున్నాడు. అలా సామాజిక కార్యకమాలులో భాగంగా ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో రోజు స్కూల్ కి వెళ్ళే దూరప్రాంత విద్యార్థుల కు ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ ద్వారా గుర్తించి ఆ విద్యార్థులకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ సహకారంతో ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో సైకిళ్ళు పంపిణీ చేసి వారి చదువుకు ఆటంకం లేకుండా చేశారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఇంటెన్సివ్ కేర్ లో ఏసీలు , స్కానింగ్ యంత్రం పని చేయడం లేదని తెలిసిన వెంటనే స్వయంగా పరిశీలించి,అప్పటికప్పుడు మాట ఇచ్చి సంబంధించిన అధికారులతో మాట్లాడి ఉదయం వరకు వాటిని అమర్చేలా చేసిన మన సున్న మహారాజు తుమ్మల యుగంధర్. అలా చేయడం వలన ప్రజలు,రోగులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గత సంవత్సరం వచ్చిన మున్నేరు వరదలకు రెండు రోజుల క్రితం వచ్చిన వరదలకు నిరాశ్రయులైన కుటుంబాలకు, పేద విద్యార్థులకు సుమారు పన్నెండు వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టి,తుమ్మల ప్రజా సేవా కార్యక్రమాల వారసులుగా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడిగా తుమ్మల యుగంధర్ విరామం లేకుండా రేపటి పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో భవిష్యత్ కు అండగా నిలవడం గొప్ప విషయంగా ముంపు ప్రజలు కొనియాడారు. ఇటీవల "మన తుమ్మల మన ఖిల్లా "పేరుతో చారిత్రక నేపథ్యం ఉన్న ఖిల్లా పరిసర ప్రాంతాల్లో ఖిల్లా శుభ్రత కార్యక్రమంకి పిలుపునిచ్చి స్వయంగా శుభ్రతను చేసి మాటల మనిషి కాదు చేతల మనిషినని నిరూపించుకోవడం విశేషం. తండ్రి నేర్పిన రాజకీయ పాఠాలు, తండ్రి చేసిన మంచి పనుల నుండి స్ఫూర్తి పొందిన యుగంధర్. సేవే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నడుచుకుంటున్నాడు.నిజమైన విశ్వసనీయతతో వినమ్రతతో జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ రకాల ప్రజల సమస్యలును తన నిర్దిష్టమైన ప్రణాళికతో పరిష్కరించడంలో ముందున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం, విధేయత, తండ్రి బాటలో నడుస్తూ ఉండటం తమ తల్లిదండ్రులుకు తనయుడిగా జన్మించడం తన పూర్వ జన్మ సుకృతంగా భావించాడు. అవసరాలకు చప్పట్లు, జేజేలు కొట్టే కార్యకర్తలు కాకుండా అందుబాటులో ప్రజలకు ఉంటూ సేవే లక్ష్యంగా భావించే కార్యకర్తలను, యువకులను తన అనుచరులుగా కలిగి ఉండటం డాక్టర్ తుమ్మల యుగంధర్ వ్యక్తిత్వం. నాయకత్వ పటిమకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. తన కార్యాలయంలో ప్రజాజ్యోతి ప్రతినిధి పలకరించగా సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటూ, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తిగా ఉండటమే నా కర్తవ్యంగా, ప్రజల సంతోషంమే తన సంతోషంగా తుమ్మల యుగంధర్ సంభోదించారు.








## 16 న ఆర్యవైశ్యుల వనసమారాధన"

- సామూహిక సత్యదేవుని వ్రతాలు"



**వేంసూరు,నవంబర్03(ప్రజాజ్యోతి) :** కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా వేంసూరు మండల ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 న వన సమారాధన వేడుక నిర్వహించనున్నట్లు ఆర్య వైశ్యులసంఘం పెద్దలు సోమవారం సాయంత్రం నిర్ణయించారు.మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల షిర్డీ సాయిబాబా దేవాలయ ఆవరణలోని మంటపంలో మండల ఆర్యవైశ్యులసంఘం ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఆర్యవైశ్యుల సమావేశంలో పలు నిర్ణయాలు చేశారు.వన సమారాధన మర్లపాడు గ్రామంలో నిర్వహించాలని,అదే రోజు ఉదయం సామూహిక సత్యదేవుని వ్రతం నిర్వహించాలని నిర్ణయించారు.వివరాలకు నిర్వహుకులైన మండల అధ్యక్షులు నడిపల్లి వాసుదేవరావు (చిన్నబుజ్జి), ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాసరావు లకు చెందిన ఈ 9989113810, 9849778251 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో:మాజీ అధ్యక్షులు కొణిజర్ల వెంకటేశ్వరరావు(వెంకన్న బాబు),మాజీ అధ్యక్షులు నడిపల్లి సతీష్,మర్లపాడు మాజీ అధ్యక్షులు యశోద హరి రామకృష్ణ,కొత్తా రామారావు,నడిపల్లి అనీల్ కుమార్,నడిపల్లి పురుషోత్తం, నాళ్ల రామకృష్ణ,తూనుగుంట్ల రమేష్,దారా వాసుదేవరావు,పసుమర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్నికైన గూడూరు వెంకటేశ్వర రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో జమలాపురం గ్రామంలో వాసిరెడ్డి కళ్యాణమండపంలో సోమవారం ఎర్రుపాలెం మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మరియు ఎర్రుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమందుల శామ్యూల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలలో ఉన్న తన కుటుంబ సభ్యుల్ని కలుసుకోవడానికి వెళుతున్న సందర్భంలో పార్టీ కార్యకలాపాలకు తాత్కాలికంగా దూరంగా ఉండవలసిన పరిస్థితుల్లో మండలంలోని పార్టీ కార్యకలాపాలని కొనసాగించడానికి తాత్కాలిక అధ్యక్షునిగా గూడూరు వెంకటేశ్వర్ రెడ్డిని నియమిస్తున్నట్లు ఆయన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జువ్వాజీ భాస్కరరావు వాసిరెడ్డి కృష్ణకుమారి అయ్యవారిగూడెం మాజీ సర్పంచ్ గోసు రామారావు పోగంటి నాగేశ్వరరావు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి వేముల శ్రీనివాసరావు రాజా నందియా చాట్ల బాబురావు కొర్లపాటి శ్రీనివాసరావు వేముల వెంకటేశ్వరరావు దేవరకొండ మోహన్ రావు కర్నాటిశ్రీనివాస్ రెడ్డి నాని కోగంటి సత్యనారాయణ గంగవరపు కృష్ణారావు ఎస్ కే లాలు వరికూటి రవి. వరికూటి. శ్రీనివాసరావు మారాబత్తుల వెంకన్న పామర్తి శ్రీనివాసరావు పోగంటి నాగేశ్వరరావు వేముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

- ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సీపీ ఖమ్మం ఉత్తర్వుల మేరకు ఏసీపీ ట్రాఫిక్ పర్యవేక్షణ లో ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ, అర్ ఐ నాయిడు ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం వేరు వేరు ప్రదేశాలలో ముస్తఫానగర్,కాలవొడ్డు,ఖానాపురం స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.శని,ఆదివారం కలిపి 61 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. అక్టోబర్ నెలలో మొత్తం 466 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. 128 రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ మోడీఫైడ్ సైలెన్సర్స్ మార్చడం జరిగింది. కావున ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు.బుల్లెట్ సైలెన్సర్ మార్చి నడపరాదు. మీ వాహనాలకి నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపరాదని అన్నారు.

## జీఆర్పీ, ఆర్పీఫ్ సంయుక్త ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ లో గంజాయి పట్టివేత



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సూపరిండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ సికింద్రాబాద్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ కాజీపేట ఆదేశానుసారముగా ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ ఖమ్మం ఎన్. అంజలి ఆధ్వర్యంలో, జె సురేష్ఎస్సై జిఆర్పీ డోర్నకల్ మరియు ఆర్పీఫ్ ఖమ్మం జిఆర్పి సంయుక్త సిబ్బంది ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ టు పై జనరల్ తనిఖీలు చేయుచుండగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి దగ్గరరెండు బ్యాగ్ ల తో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా రాష్ట్రంలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి షోలాపూర్ లో అధిక ధరకు అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని ఉదేశ్యం తో ఎ విదంగానైన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించలి మేము ఇద్దరం కలిసి మా రాష్టం అయిన ఒరిస్సా లో ఒక ఐదు గంజాయి ప్యాకెట్ లు తక్కువ ధరకు కొనుగోలు చేసి మా రెండు బ్యాగ్ లో అట్టి గంజాయి ప్యాకెట్ లను పెట్టుకొని ఆదివారం సాయంత్రం సమయం లో షోలాపూర్ వెళ్ళుట కొరకు,భునేశ్వేర్ రైల్వే స్టేషన్ నందు కోణార్క్ ఎక్ప్రెస్స్ నందు ఎటువంటి ప్రయాణపు టికెట్ లేకుండా స్లీపర్ కోచ్ నందు ఎక్కి ప్రయనించు చుండగా ఉదయం సమయం లో టి సి టికెట్ ను చెక్ చేస్తూ ఉండగా మా దగ్గర టికెట్ లేనందున మాకు భయం వేసి ఖమ్మం రైల్వే స్టేషన్ లో దిగినాము,తర్వాత వచ్చే వేరే రైలుబండి ఎక్కి షోలాపూర్ వెళ్ళాలి అనే ఉద్దేశంతో ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ 2 పై ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద వేచి ఉండగా రైల్వే పోలీస్ ఖమ్మం వారు పట్టుకున్నారు రెండు బాగ్స్ లో అందులో 10..18కేజీలు గంజాయి ,ఖరీదు రూ 5,15, 000 వేల రూపాయలు ,గంజాయిని పట్టుకొని అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్ కొరకు కాజీపేట రైల్వే కోర్టుకు హాజరు పరిచారు.

## ధ్రువీకరణ పత్రాల మంజూరు పై జాప్యం చేస్తున్న ఆర్ ఐ

- ప్రజావాణి లో తహసిల్దార్ కు ఫిర్యాదు



**కల్లూరు నవంబర్ 03 ప్రజా జ్యోతి** కల్లూరు రెవిన్యూ కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాల మంజూరు పై ఆర్ ఐ పై తహసిల్దార్ కు ఫిర్యాదు. మండల పరిధిలోని పలు గ్రామాల లో విద్యార్థులకు సంబంధించి పలు రకాల ధ్రువీకరణ పత్రాలతో పాటు మరణ ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ ,కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, కులము, ఆదాయము, నూతన రేషన్ కార్డులు తదితర పత్రాలు, మంజూరు లో ఆర్ ఐ ఉమామహేశ్వరరావు జాప్యం, నిర్లక్ష్యం చేస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు బొగ్గుల వెంకటరెడ్డి తో పాటు మరికొందరు సోమవారం ప్రజావాణిలో తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల దారుల వద్ద నుంచి మామూళ్లు వసూళ్లు చేస్తున్నట్లు ఫైలు కో ధర సంతకానికి కో రేటు గ్రామాల్లో ప్రైవేటు వ్యక్తులను ఏజెంట్లుగా పెట్టుకుని ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నట్లు తాసిల్దార్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దరఖాస్తులు చేసిన వాటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా నెలలు తరబడి దృవీకరణ పత్రాలు ఆలస్యం చేస్తున్నట్లు వారు ఫిర్యాదు చేశారు. ధ్రువీకరణ పత్రానికి దరఖాస్తుదారునికి పరిశీలనకు నెలలు తరబడి పడుతుందని దీనికిగాను విద్యార్థుల తల్లి దండ్రులు దరఖాస్తుదారులు రేషన్ కార్డు దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నట్లు అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై తాసిల్దారును వివరణ కోరగా ఆర్ ఐ వన్ పది నెలల నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని అతనిపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చర్యలకు సిద్ధమవుతున్నట్లు తహసిల్దార్ పులి సాంబశివుడు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తహసీల్దార్.రవి కుమార్



**పాలేరు ఆర్సి నవంబర్ 03 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను కూసుమంచి తహసీల్దార్ రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ప్రభుత్వం బోనస్ అందిస్తుందని తెలిపారు. ఎంపీడీవో, ఎంపీఓ, అగ్రికల్చర్ ఏఓ, ఐకెపి ఎపిఎం శ్రీనివాస రావు, సీసీ, శ్రీ వెంకటేశ్వర గ్రామ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, వివోఏ, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా , సంతోషంగా జీవించడానికి ఐదు సూత్రాలు

- సమతుల్య ఆహారం , సరైన నిద్ర , పరిశుభ్రత , వ్యాయామం , వినోదం
- అవగాహన సదస్సులో డాక్టర్ కె.వి కృష్ణారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పుట్టకోట ప్రాథమిక హై స్కూల్ లో న్యూ లక్ష్య ఎన్జీవో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంగా , సంతోషంగా జీవించడానికి ఐదు సూత్రాలు అనే అంశంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పిల్లల డాక్టర్ కె.వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . ప్రస్తుతం ఉన్న జనరేషన్లో పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోను వాడుతున్నారని అన్నారు . దీనిని తగ్గించడానికి తల్లిదండ్రులు తగు చర్యలు చేపట్టాలని అలాగే ఆహారం అలవాట్లలో మార్పు తీసుకుని రావాలని సమతుల్య ఆహారం కూరగాయలు , పండ్లు తో పాటు సరైన నిద్ర ,పరిశుభ్రత ,వ్యాయామం , వినోదం అందించాలని సూచించారు .వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్య ఎన్జీవో ఫౌండేషన్ ఫౌండర్ గరిడేపల్లి సత్యనారాయణ , ఎస్ జ్యోతి హెడ్మిస్ట్రెస్ , సుజాత బయాలజీ టీచర్ , పద్మావతి సైన్స్ టీచర్ ,నాగలక్ష్మి ప్రైమరీ స్కూల్ టీచర్ మరియు విద్యార్థులు , స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండల పరిషత్ నూతన భవన నిర్మాణానికి 18.75కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తయారు చేయాలని సంకల్పంతో ఇప్పటికే వేలకోట్ల రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న భట్టి విక్రమార్క అభివృద్ధి ప్రధాతని ప్రత్యేకంగా ఎర్రుపాలెం మండలం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న బట్టి విక్రమార్క కి మండల ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని మండల ప్రజల తరఫున మరొక్కసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలియజేశారు

## రాజుపాలెం సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో గల పిఎసిఎస్ రాజుపాలెం పి పి సి వెంకటాపురం పిపిసి నర్సింహాపురం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రంలను రాజుపాలెం సహకార సంఘం అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ప్రారంభించినారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ బి సాయి శివ ఏఈఓ కె వంశీకృష్ణ సాయి సహకార సంఘం ఉపాధ్యక్షులైన శ్రీనివాసరావు ఎర్రుపాలెం మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులైన కర్నాటి సుధాకర్ రెడ్డి రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి రాజుపాలెం మాజీ ఎంపీటీసీ దోమందుల సామేలు రాజుపాలెం గ్రామపంచాయతీ మాజీ అధ్యక్షులైన బూసుపల్లి వెంకటరెడ్డి రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులైన బొగ్గుల శ్రీనివాస రెడ్డి వెంకటాపురం పాలకేంద్ర అధ్యక్షులైన వెన్నపూస వెంకట రెడ్డి వేముల వెంకటేశ్వరరావు కోగంటి నాగేశ్వరరావు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి కళ్యాణం భూషయ్య కొర్లపాటి వెంకటేశ్వరరావు మోహన్ రావు కొర్లపాటి శ్రీనివాస రావు నవీన్ మరియు పాలకవర్గం సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మెప్మా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాలను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కే చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులు విజయ్ చంద్ర, ఏవో సాయి దీక్షితులు, తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, ఏం సి వైస్ చైర్మన్ ఆయిలూరి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు అద్దంకి రవికుమార్, వేల్పుల చెంచయ్య, వేమీరెడ్డి అనురాధ, షన్ను, తూములూరి రాజా, బాలు నాయక్, బాబురావు, కోట డేవిడ్, పులిబండ్ల చిట్టిబాబు, తూమాటి నవీన్ రెడ్డి, నాగిరెడ్డి, మాగం ప్రసాద్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మి , బుచ్చయ్య, బుచ్చిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ యర్రమల శ్రీనివాసరెడ్డి, మెప్మా డీసీఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన అడపా అనీల్ చౌదరి

**తల్లాడ, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామానికి చెందిన తూము నరసింహారావు. కుమార్తె వివాహం ఆదివారం వైరాలోని కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు కడప అనిల్ చౌదరి హాజరై నూత న వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. ఆశీర్వాడించారు. కార్యక్రమంలో నూతన కల్లు సీనియర్ నాయుకులు గణేషుల రవి, నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో విధులకు గైర్హాజర్ హిందీ పండిట్

- **కల్లూరు అంబేద్కర్ నగర్లో చోద్యం చూస్తున్న ప్రధానోపాధ్యాయుడు అధికారులు..**






**కల్లూరు నవంబర్ 03 ప్రజా జ్యోతి**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు , కే జీ బీ వీ మోడల్ పాఠశాలాలు మొత్తం 26,825 పాఠశాలలు 1,28,760 బోధ నేతర సిబ్బందితో రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన బీదల విద్యార్థుల అభివృద్ధికి కొరకు ప్రణాళికతో ముందడుగు వేస్తుంటే ఓనమాలతో పిల్లలకు అక్షరాలు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చి ఉదయం సంతకం చేసి వెంటనే విధుల దుమ్మా కొట్టి మరల సాయంత్రం మూడు గంటల 25 నిమిషాలకు వచ్చి హాజరు రికార్డులో సంతకం చేసి మరల పాఠశాలకు దుమ్మా కొడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధికారుల మాటలను కూడా పట్టించుకోకుండా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సూచనలను మరియు తోటి ఉపాధ్యాయులు ఏమనుకుంటారు అనే సైతం లెక్క చేయని స్థితిలో ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఓ ఉపాధ్యాయుడు. సోమవారం కల్లూరు పట్టణం పరిధిలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు విధులకు దుమ్మా కొడుతూ ప్రతినిత్యం జరుగుతున్న తంతు తీరు విద్యార్థిని విద్యార్థుల జీవితాలపై ఉపాధ్యాయుడు నిర్లక్ష్యానికి ఒక్క తరం విద్యార్థుల భవిష్యత్ గందరగోళంగా మారిన దయనీయ స్థితి. పూర్తి వివరాల్లోకి వెళితే కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో ప్రాథమిక పాఠశాలలో నిరంతరం పేద విద్యార్థులకు సిలబస్ పరంగా విద్య బోధనలు అందిస్తూ సకాలంలో పాఠాలను చెప్పి విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడు తన విధులను సక్రమంగా ఇష్టం లేని రీతిగా ఉద్యోగం చేస్తూ పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్న సంఘటన చోటుచేసుకుంది. గత ఆరు నెలల నుండి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు హిందీ పాఠాలు చెప్పి విద్యార్థుల్లో భాష నైపుణ్య టింపొందించాల్సి మరియు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది వేయాల్సిన ఉపాధ్యాయుడు విధులకు దుమ్మా కొడుతూ పాఠాలు చెప్పక విద్యార్థిని విద్యార్థులకు హిందీ భాష తెలియక అనేక ఇబ్బందులు పడుతూ పలుమార్లు ఉన్నత స్థాయి అధికారులకు దృష్టికి తెలియపరిచిన గాని వాళ్లు వచ్చి పద్ధతి మార్చుకోవాలి విధివిధానాలు మార్చుకోవాలి అంటూ పలుమార్లు హెచ్చరించిన ఎన్నో మెమోలు ఇచ్చినా తన తీరు మార్పు లేదు విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు తోటి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఎంతో నచ్చ చెప్పిన తీరు మారట్లేదు హిందీ పండిట్ ఉపాధ్యాయుల భాషలో ప్రాధాన్యత అట్టి భాష విద్యార్థిని విద్యార్థులు రాయనికి రాక చదవలేక అవస్థలు పడుతున్న తీరు వర్ణాతీతంగా మారింది దీనిపై అధికారులు వెంటనే స్పందించి ఉపాధ్యాయుడు తీరు మారే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకొని విధులు సక్రమంగా నిర్వహించే విధంగా పాఠశాలకు తగు చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, కల్లూరు అంబేద్కర్ నగర్ వాసులు కోరుకుంటున్నారు.

## సామినేని హత్య కేసులో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి...సీపీఎం




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీపీఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు,రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సామినేని రామారావు హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వర్గ సమావేశం నండ్ర ప్రసాద్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... 74 ఏళ్ల వయసు ఉన్న సామినేని రామారావును కాంగ్రెస్ గుండాలు హత్య చేయడం దుర్మార్గమన్నారు. పాతర్లపాడు గ్రామంలో సీపీఎం పార్టీకి పూర్వవైభం వస్తుందని,తమకు సర్పంచ్ గెలిచే అవకాశాలు లేవని కాంగ్రెస్ భావించి సీనియర్ నాయకుడిని హత్యగావించడం దుర్మార్గమన్నారు.డిప్యూటీ సీఎం భట్టి నైతిక బాధ్యత వహించి తన ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సామినేని రామారావు హత్యకు నిరసనగా నేడు ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ర్యాలీకి మండలంలోని సీపీఎం శ్రేణులు,అభ్యుదయవాదులు,మానవతావాదులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ,తోట పెద్ద వెంకటరెడ్డి,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పెరుమాళ్ళపల్లి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

### కామంచికల్ లో నిరసన....

సామినేని రామారావు హత్యను ఖండిస్తూ కామంచికల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి పూల మాల వేసే నివాళులర్పించారు. సామినేని రామారావు హత్య కేసులో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు,చెరుకూరి రామకృష్ణ,అనంతనేని వీరయ్య,హనుమంతు శేషగిరి,చెరుకూరి వెంకట నరసయ్య,కొమ్మినేని నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## పొలాల బాట పట్టిన వ్యవసాయ శాఖ అధికారులు





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు భరోసా ఇచ్చిన నేపథ్యంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు చొప్పున నష్టపరిహారాన్ని గుర్తించడంలో వ్యవసాయ అధికారులు పొలాల బాట పట్టారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం నాడు వ్యవసాయ విస్తరణ అధికారి ఆదర్శ్ గుర్రాలపాడు లో పర్యటించారు. తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను మరియు మున్నేరు నది ప్రవాహిక ప్రాంతాలను ఆయన సందర్శించి నష్టపోయిన రైతులను గుర్తించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సెల్ ఫోన్ యాప్ ద్వారా అదే సర్వే నెంబర్ లో నుండి ఫోటో దింపడం జరుగుతుంది. ఎలాంటి తప్పు దోవలు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిష్టాత్మకంగా నష్టపోయిన రైతులను గుర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దొడ్డ వెంకటప్పయ్య, మొర్రిమెకలా నాగేశ్వరరావు, నూకల లింగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.